క్లుప్తంగా

శివాలయం స్థలాన్ని కాపాడాలి



శివాలయం వద్ద మోకిల గ్రామస్తులు

శంకర్‌పల్లి: మండలంలోని మోకిల గ్రామంలో గల శివాలయం స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు శనివారం కోరారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య మాట్లాడుతూ.. కొల్లూరు–టంగటూరు మధ్య 100 ఫీట్ల వెడల్పుతో రాష్ట్ర ప్రభుత్వం రేడియల్ రోడ్డు నిర్మాణం చేపడుతోంది. దాంట్లో భాగంగా మోకిల శివాలయంలోని కొంతభాగం రోడ్డులోకి వెళ్లేలా అధికారులు డిజైన్ చేశారు. దాన్ని రీడిజైన్ చేసి ఆలయానికి పక్కనే మరి కొంత ప్రభుత్వ స్థలం ఉందని, దాన్ని ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు. సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ శివాలయానికి, పక్కనే ఉన్న లక్ష్మీనర్సింహస్వామి దేవాలయానికి నిత్యం వందలాది మంది భక్తుల వచ్చి వెళ్తుంటారని పేర్కొన్నారు.

విద్యార్థులకు బహుమతుల అందజేత



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

షాబాద్: విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని బీజేపీ జిల్లా అధికారి ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మన్‌మర్రి ప్రాథమిక పాఠశాలకు శ్రీధర్‌రెడ్డి రూ.10వేల రూపాయల విలువ గల సౌండ్ సిస్టమ్, గణతంత్ర వేడుకల్లో గెలిచిన విద్యార్థులకు వెంకట్‌రెడ్డి రూ.5వేల రూపాయల బహుమతులు పాఠశాలకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్, వెంటకమ్మ, విద్యార్థులు ఉన్నారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ



కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న విద్యార్థి

కొత్తూరు: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థి సద్దాంఖాన్ ప్రతిభ కనబర్చినట్లు ఎంఈఓ అంగూర్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. హైద్రాబాద్‌లోని ఎల్‌బీనగర్ బహదూర్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థి రాసిన వ్యాసం మూడో బహుమతి సాధించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా విద్యార్థి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా బహుమతిని అందుకున్నట్లు వివరించారు. జిల్లాస్థాయిలో రాణించడం పట్ల విద్యార్థిని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించినట్లు పేర్కొన్నారు.

ఆకట్టుకున్న మోడల్ ఎలక్షన్లు

- సాధారణ ఎన్నికల మాదిరిగానే నిర్వహణ
- ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థులు



బ్యాలెట్ బాక్స్‌ల వద్ద ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్, విద్యార్థులు

షాబాద్: ఎలక్షన్ల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని సర్దార్‌నగర్ ఉన్నత పాఠశాలలో స్కూల్ స్టూడెంట్ అగర్–2025 ఎలక్షన్లు నిర్వహించారు. విద్యార్థులందరూ తమ ఓటు హక్కును రహస్య బ్యాలెట్ పద్ధతిలో వినియోగించుకున్నారు. ఇలాంటి స్కూల్‌స్థాయి మోడల్ ఎలక్షన్ ద్వారా ఎన్నికల ప్రక్రియ ఎలా ఉంటుందో విద్యార్థులు అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంచేందుకు ఇలాంటి ఎలక్షన్లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

భయపెడుతున్న బడులు!

- శిథిలావస్థలో పాఠశాల భవనాలు
- భయాందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు
- పట్టించుకోని అధికారులు



శిథిలావస్థలో బైరంపల్లి పాఠశాల భవనం

కొందుర్గు: బడి బాగుంటే ఊరు బాగుంటుంది.. విద్యాభివృద్ధితో దేశాభివృద్ధి సాధ్యమవుతుంది.. అంటూ నాయకులు, అధికారులు వేదికలపై ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తుంటారు. కానీ ఇది ఆచరణలో సాధ్యం కావడం లేదు. కొందుర్గు మండలంలోని చాల గ్రామాల్లో చాలా గ్రామాల్లో పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరి, విద్యార్థుల చదువుకు ఆటంకం తప్పడం లేదు. ఎప్పుడో 50 ఏళ్ల క్రితం నిర్మించిన భవనాలకు మరమ్మతులు చేయకపోవడంతో పైకప్పులు పెచ్చులూడి విద్యార్థులపై పడుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వాపోతున్నారు.

పెచ్చులూడుతున్న పైకప్పులు..

మండలంలోని బైరంపల్లి, రామచంద్రాపూర్, లాలపేట, ఆగిర్యాల, ఉమ్మెంత్యాల తదితర గ్రామాల్లో పాఠశాలల భవనాలు పూర్తిగా శిథిలమై ఎప్పడు కూలిపడి ఎలాంటి ప్రమాదాలు సంభవిస్తాయోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. బైరంపల్లి ప్రాథమిక పాఠశాలలో 5 తరగతులకు గాను 11 మంది బాలురు, 13 మంది బాలికలు మొత్తం 24 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలకు రెండు గదులు ఉండగా ఒక గదిని గ్రామపంచాయతీకి కేటాయించారు. ఇక మిగిలిన ఒక గది పూర్తిగా శిథిలమై కూలిపడే పరిస్థితికి చేరుకుంది. అదేవిధంగా రామచంద్రాపూర్ పాఠశాలలో 5 తరగతులకుగాను 50 మందికి పైనే విద్యార్థులు చదువుతున్నారు. కాని పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో ఈ ఏడాది వర్షాకాలంలో పాఠశాలను పక్క గ్రామమైన పుల్సుమామిడి పాఠశాలలో నడిపారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు



రామచంద్రాపూర్ పాఠశాల తరగతి గదిలో పెచ్చులూడిన పైకప్పు

అధికారులు స్పందించాలి



పాఠశాల భవనం పూర్తిగా శిథిలమై విద్యార్థులపైన పడిపోయే పరిస్థితి ఏర్పడింది. పెచ్చులూడి విద్యార్థులపైన పడుతున్నాయి. రెండు రోజుల క్రితమే ఓ బాలుడి పక్కనే పెద్ద పెచ్చు ఊడిపడింది. తృటిలో ప్రమాదం తప్పింది. అధికారులు స్పందించాలి.

– కె.రమేశ్, బైరంపల్లి

నిధులు మంజూరయ్యాయి



పాఠశాల భవనం నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఉన్నతాధికారులకు నివేదించి త్వరలోనే పనులు ప్రారంభించేలా చూస్తాం. విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త పడేందుకు ఉపాధ్యాయులకు సూచిస్తాం.

– లక్ష్మిఅనురాధ, ఎంపీడీఓ

కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా ఎర్రోళ్ల జగన్



నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా ఎర్రోళ్ల జగన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎర్రోళ్ల జగన్‌కు నియామకపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత తీసుకెళ్తానని, అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎర్రోళ్ల జగన్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘునాయక్, డంగు శ్రీనివాస్ యాదవ్, ఎండీ ఇబ్రహీం, పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు తావుర్యా నాయక్, రమేశ్ రాథోడ్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్, మేఘబాయి, హన్యా నాయక్, ప్రవీణ్, లోక్య, రాజు, రెడ్యాలాల్, అంజ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేద్దాం

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి



దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దాత కృష్ణారెడ్డి

మొయినాబాద్‌రూరల్: దేవాలయాల అభివృద్ధితోనే మానవుడికి మానశాంతి, ప్రశాంతత లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కేతిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మోత్కుపల్లి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో మైసమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి తనవంతుగా రూ.3లక్షల రూపాయలను విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని కృష్ణారెడ్డి పేర్కొన్నారు. తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా దాతను ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు దారెడ్డి కృష్ణారెడ్డి, వడ్ల వెంకటయ్య, బసవారెడ్డి, సుమన్, ప్రశాంత్‌రెడ్డి, గోడుగు యాదయ్య, మల్లేష్, రెడ్డిమోనీ యాదయ్య, కృష్ణ, బుచ్చిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, పల్లె అంజయ్య, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు పనులు ప్రారంభం



కేశంపేట: రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కేశంపేట: షాద్‌నగర్ నుంచి కేశంపేట గ్రామం వరకు 20 కిలోమీటర్ల దూరం రోడ్డు పనులకు గతంలో 15 కోట్ల నిధులు మంజూరయ్యాయి. షాద్‌నగర్ నుంచి కమ్మదనం వరకు రోడ్డు పనులు సంవత్సరం క్రితం పూర్తయ్యాయి. కమ్మదనం నుంచి కేశంపేట వరకు సుమారు 15 కిలోమీటర్ల దూరం రోడ్డుపై గుంతలు ఏర్పడి రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయమై సాక్షి దినపత్రిలో కథనాలు వచ్చాయి. దీంతో స్పందించిన జిల్లా ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ వేంకటేశ్వర్ రావు కాంట్రాక్టర్‌తో మాట్లాడి రోడ్డు పనులు ప్రారంభమయ్యే విధంగా కృషిచేశారు. శనివారం ప్రారంభమైన రోడ్డు రీబీటీ పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇప్పలపల్లి గ్రామంలో పరిశీలించారు. పనులు ప్రారంభయ్యే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యేను ఆయా గ్రామాల ప్రజలు అభినందించారు. సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సాక్షి దినపత్రికకు ప్రయాణికులు కృతజ్ఞతలు చెప్పారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని బైర్కాన్‌పల్లి, కొత్తపేట, నిర్దవెల్లి, తొమ్మిదిరేకుల, సుందరపురం గ్రామాల్లో పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, కరుణాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేశ్, పల్లె అనంద్, తాండ్ర శ్రావణ్‌రెడ్డి, యెన్నం శ్రీధర్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి, తైదా పర్వతాలు, రూప్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

చేవెళ్ల: నూతనంగా ఎన్నికైన గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్‌కు చేవెళ్లలోని కురుమ సంఘం నాయకులు సన్మానించారు. చేవెళ్లలోని మార్కెట్ యార్డు వద్ద శనివారం మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో నాయకులు డైరెక్టర్ పాండుయాదవ్‌ను శాలువా, పూలమాలతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కురుమ కులానికి చెందిన పాండుకు మార్కెట్ కమిటీలో అవకాశం లభించటం సంతోషంగా ఉందని చెప్పారు. కురుమలను గుర్తించి అవకాశం కల్పించిన చేవెళ్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, నాయకులు విఠలయ్య, కురుమ సంఘం నాయకులు నర్సింలు, వెంకటేశ్, సత్యం, కుమార్, మల్లేశ్, ప్రభాకర్, రాములు, శ్రీనినవాస్, దయాకర్, విజయ్, శ్రీకాంత్, సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు

చేవెళ్ల: ఏబీవీపీ ఆధ్వర్యంలో చేవెళ్లలో కళాశాలల విద్యార్థులకు ఖేల్ భారత్ పేరుతో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు ఏబీవీపీ ఖేల్ భారత్ కన్వీనర్ విజయ్ అన్నారు. చేవెళ్లలో శనివారం ఏబీవీపీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ.. మండలంలోని వివిధ కళాశాలల విద్యార్థులకు ఈ నెల 27, 28, 29 తేదీల్లో చేవెళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ పోటీల నిర్వహణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, అన్ని కళాశాలల విద్యార్థులకు సమాచారం అందించామని పేర్కొన్నారు.ఈ పోటీల్లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

ఎంఈఓ మనోహర్

షాద్‌నగర్: విద్యార్థులు కష్టపడి చదివి ఉజ్వల భవిష్యత్ పొందాలని ఎంఈఓ మనోహర్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నందారం అశోక్‌యాదవ్ విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ.. దాతలు, ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని, ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, తద్వారా భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. అనంతరం అశోక్‌యాదవ్‌ను అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు కళావతి, భాగ్యలక్ష్మి, కౌన్సిలర్ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్, శివ, జంగయ్య, శ్రీను, జంగారెడ్డి, బాలయ్య, సుదర్శన్, అహ్మద్, కృష్ణయ్య, మాల మహేశ్, ప్రేమ్‌కుమార్, చరణ్ పాల్గొన్నారు.

ఊరెళ్లను మున్సిపాలిటీలో కలపొద్దు

ఎమ్మెల్యే కాలె యాదయ్యకు గ్రామస్తుల వినతి



ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు, ప్రజలు

చేవెళ్ల: కొత్తగా ఏర్పాటు చేయనున్న చేవెళ్ల మున్సిపాలిటీలో ఊరెళ్ల గ్రామాన్ని కలపకుండా చూడాలని ఎమ్మెల్యే కాలె యాదయ్యను గ్రామస్తులు కోరారు. మండలంలోని ఊరెళ్ల గ్రామ ప్రజలు, నాయకులు, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ సర్పంచ్‌లు జహంగీర్, నర్సింలు, మాజీ ఉపసర్పంచ్‌లు విఠలయ్య, వార్డుసభ్యుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున శనివారం ఉదయం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపొద్దని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు తమ గ్రామం చేవెళ్లకు దూరంగా ఉందని, గ్రామంలో ప్రజలంతా పేద వారేనని కూలీ, వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారని పేర్కొన్నారు. దాదాపు 300ల మందికిపైగా ఉపాధి హామీ పనులు చేసే కూలీలే ఉన్నారని గుర్తుచేశారు. మున్సిపాలిటీలో కలిపితే గ్రామంలో ఉపాధి హామీ పనులు లేకుండా కూలీలకు ఉపాధి కరువవుతుందన్నారు. చేవెళ్ల సరిహద్దు గ్రామం కూడా కాదని తమ గ్రామాన్ని ఎలా మున్సిపాలిటీలో కలుపుతారని అడిగారు. దీనిపై ప్రభుత్వ పెద్దలతో, అధికారులతో మాట్లాడి మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలపకుండా చూడాలని వేడుకున్నారు. గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించాలని, గ్రామస్తులంతా కలిసి మున్సిపాలిటీ వద్దని తీర్మాణిస్తున్నామన్నారు. గ్రామ ప్రజల అభిప్రాయం లేకుండా మున్సిపాలిటీలో కలిపితే ఆందోళనలు, అమరణ నిరాహార దీక్షలు కూడా చేపడుతామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారి సమస్యపై సానుకులంగా స్పందించారు. తప్పకుండా ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని ఆయన గ్రామస్తులకు సర్ది చెప్పారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, యువకులు, గ్రామస్తులు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

జిల్లా కౌన్సిల్ సభ్యుడు సతీశ్‌రెడ్డి



కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న సతీశ్‌రెడ్డి, మహేందర్

షాబాద్: బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పీసరి సతీశ్‌రెడ్డి, యువ మోర్చా జిల్లా కార్యదర్శి కూతురు మహేందర్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఎంఎస్ గార్డెన్‌లో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ సత్తా చాటాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దేశంలో బీజేపీని అతి పెద్ద రాజకీయ పార్టీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జి పొన్న రాజీవ్‌రెడ్డి, సీనియర్ నాయకులు క్యామ నారాయణ, కొత్తపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, పి.శ్రీను, నాయకులు తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యానికి పునాది ఓటు

- అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- జాతీయ ఓటరు దినోత్సవంలో అధికారులు



షాద్‌నగర్: ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్డీఓ సరిత



మొయినాబాద్‌లో..

షాద్‌నగర్: ప్రజాస్వామ్యానికి ఓటు పునాదిలాంటిందని ఆర్డీఓ సరిత అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం షాద్‌నగర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ ర్యాలీని ఆర్డీఓ ప్రారంభించి మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇది ప్రతి పౌరుని బాధ్యత అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు వజ్రాయుధంలా పని చేస్తుందన్నారు. అర్హులైన ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించాలని సూచించారు. సందర్భంగా ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పార్థసారధి, ఎంఈఓ మనోహర్, ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్, ఎలక్షన్ డీటీ బాలవర్ధన్, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్, ఆర్ఐలు సలీం, రోజా తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు సన్మానం

చేవెళ్ల: మన ప్రజాస్వామ్య దేశంలో ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని, దీని విలువ ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని తహసీల్దార్ కృష్ణయ్య, సీఐ భూపాల్ శ్రీధర్, ఎంఈఓ పురందాస్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేవెళ్లలోని ఆర్డీఓ కార్యాలయం ఎదుట క్రమం తప్పకుండా ఇన్నేళ్లుగా ఓటు హక్కును వినియోగించుకుంటున్న సీనియర్ సిటిజన్లను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన ఓటుహక్కు ద్వారానే పరిపాలన కొనసాగుతుందన్నారు. ఈ వ్యవస్థలో ఓటు హక్కు కీలకమైనదని, విద్యార్థి దశ నుంచి ఓటు విలువ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ కృష్ణ, ఎస్ఐ సంతోష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెరుగైన సమాజ నిర్మాణానికి ఓటే ఆయుధం

మొయినాబాద్: మెరుగైన సమాజాన్ని నిర్మించడానికి ఓటు ఒక్కటే సరైన ఆయుధమని తహసీల్దార్ గౌతమ్‌కుమార్ అన్నారు. శనివారం మొయినాబాద్ మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య, ఆర్ఐ సుజిత్‌రెడ్డి, సర్వేయర్ జలజ, రెవెన్యూ సిబ్బంది, పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొందుర్గు: కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో అధికారులు శనివారం ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కొందుర్గులో తహసీల్దార్ రమేశ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

కొత్తూరు: సమాజంలో మార్పు, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ రవీందర్‌రెడ్డి అన్నారు. కొత్తూరు పట్టణంలో శనివారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, నాయకులు సుదర్శన్‌గౌడ్, దేవేందర్‌యాదవ్, డోలి రవీందర్, కోస్గి శ్రీనివాస్, తేజ, ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నందిగామ: మండల కేంద్రమైన నందిగామలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, పలువురు నాయకులు, యువకులు పాఠశాల నుంచి తహసీల్దారు కార్యాలయం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహం సమీపంలో మానవహారం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో తహసీల్దారు రాజేశ్వర్ ప్రతిజ్ఞ చేయించారు.

ప్రతీ పౌరుడి ప్రాథమిక హక్కు

షాబాద్: ప్రజాస్వామ్యంలో ఓటు ప్రతీ పౌరుడికి ప్రాథమిక హక్కు అని షాబాద్ డిప్యూటీ తహసీల్దార్ మధు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.



కొందుర్గులో అవగాహన కల్పిస్తున్న నాయకులు, అధికారులు



చేవెళ్లలో సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న అధికారులు



నందిగామలో..